ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 05 మార్చి, 2025 | పేజీలు : 08

## ఎమ్మెల్యే మురళి నాయక్‌ను కలిసిన భూక్య పద్మ



**ప్రజాపక్షం/గూడూరు:**నూతన ఎఐసిసి ఆదివాసీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిండెట్‌గా ఎన్నికైన భూక్య పద్మ మంగళ వారం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్ చెంద్రారెడ్డి మహబూబాబాద్ శాసన షభ్యులు డాక్టర్ మురళి నాయక్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఉమాను మార్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా అమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన ఎఐసిసి చైర్మన్ డాక్టర్ తేజవత్ బెల్లయ్యనాయక్ ఎమ్మెల్యే మురళి నాయక్ జిల్లా అధ్యక్షుడు భరత్ చెంద్రారెడ్డి కి వారితో పాటు నారోజ్ మనోరమ్మా,చెన్నూరి విజయలక్ష్మీ ,లకావత్ పద్మ,భూక్య లక్ష్మీ ,పోన్నయిన దేవి, గుగులోత్ దేవిలకు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కోరుకు నిత్యం కష్టపడుతూ తనవంతు కృషి చేస్తానని ఈసందర్భంగా హామి ఇచ్చారు.

## బంగారు గొలుసుల దొంగలు అరెస్ట్



### పోలీసులను అభినందించిన జిల్లా ఎస్‌పి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఏడుపాయల్లో సత్రాలలో రాత్రి వేళలో నిద్రిస్తున్న మహిళలను టార్గెట్ చేసి మహిళల మెడల నుండి బంగారు ఆభరణాలను (పూసల తాడు) లు సత్కరించి పారిపోయిన దొంగలను పట్టుకొని ఆభరణాలు, ఆటోను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం పాపన్నపేట లోని పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించి దొంగలను విలేకరుల ముందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మార్చి 3న రాత్రి సమయంలో

తరువాయి 2లో



## జిల్లాలో 8 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

**అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు కలెక్టర్ రాహుల్ శర్మ పరీక్ష కేంద్రాలను పరిశీలన**

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**నేటి నుండి జరిగే ఇంటర్ పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు, పరీక్షా హాళ్ల పరిస్థితులు, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, సీసీ కెమెరా పర్యవేక్షణ, మార్గదర్శకాల అమలును పరిశీలించారు. ఈ సందర్భంగాతరువాయి 2లో

## టిఎన్‌జిఒ డైరీ ఆవిష్కరణ

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** హనుమకొండ టీఎన్‌జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టిఎన్జీఓస్ డైరీ ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఐఎఎస్ చేతుల మీదుగా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు హనుమకొండ జిల్లాను అభివృద్ధిలో, సంక్షేమ పథకాలు అమలులో అగ్రభాగాన నిలపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యక్రమానికి విచ్చేసిన మహిళా ఉద్యోగులు అందరికీ మార్చి 8 మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న తరువాయి 2లో

**కేంద్ర బడ్జెట్‌లో**

## తెలంగాణకు తీవ్ర అన్యాయం

### రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపిలు, ఇద్దరు కేంద్ర మంత్రులు వెంటనే రాజీనామా చేయాలి




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి. నాగయ్య అన్నారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యురాలు నలిగంటి రత్నమాల అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జి. నాగయ్య మాట్లాడుతూ బడ్జెట్ లో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వర్గాలకు నిధులు కేటాయింపులు మొండి చేయి చూపిందన్నారు. ప్రధానంగా దళితులు, బలహీన వర్గాలు, విద్య, వైద్యం రంగాలకు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించలేదన్నారు. కేంద్ర బడ్జెట్ లో రైల్వే కోచ్ లకు నిధులు కేటాయించలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కేటాయింపులు లేవన్నారు. రైతులకు రూ.10వేల కోట్లు, ఎరువులకు 11 వేల కోట్లు సబ్సిడీ తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీకి రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. నిరుద్యోగ యువతకు బడ్జెట్ లో మొండి చేయి చూపారని అన్నారు. తక్షణమే బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌ను పునర్ సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయింపు కోసం బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని లేకుంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన సన్నధాన్యానికి క్వింటాకు రూ.500బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన హామీని నేటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. మిర్చి పంటకు కింటాకు రూ. 25 వేల ధర ఇవ్వాల్సి ఉండగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా కింటాకు 12 వేల రూపాయలు మాత్రమే ధర వస్తుందన్నారు. మిర్చి రైతులకు కనీసం మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను సక్రమంగాకొనసాగించాలన్నారు. మార్చి నెల మొత్తం ప్రజా సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించి వచ్చిన సమస్యల పరిష్కా రం కోసం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహించాలన్నారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఈ సంపెల్లి బాబు, సింగారపు బాబు, కోరబోయిన కుమారస్వామి, ఆరూరి కుమార్, నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, బోళ్ల సాంబయ్య, బషీర్, దుర్గయ్య, యార ప్రశాంత్, మండలం ఏరియా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 8 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ మాట్లాడుతూ , పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 3,615మంది విద్యార్థులు పరీక్ష వ్రాయుటకు 8 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభమై మార్చి 25వ తేదీ వరకు జరుగానున్నాయని తెలిపారు. పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేశామన్నారు. జిల్లాలో 34 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు ఉండగా ప్రథమ సంవత్సరంలో 1, 820, ద్వితీయ సంవత్సరంలో 1,795 మంది మొత్తం 3,615 మంది హాజరవుతున్నారని తెలిపారు. 220 మంది ఇన్విజిలేటర్లు, 16 మంది సీఎస్, డీఓలు, మాస్ కాపియింగ్, మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూసేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్లను నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించామని పేర్కొన్నారు. ప్రత్యేక బస్సులు ఏర్పాటు ద్వారా విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి ఉదయం, మధ్యాహ్న సమయాలలో



ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల సౌకర్యం 8008878060 ఫోన్ నంబర్ తో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని, విద్యార్థులకు కావాల్సిన సమాచారం కొరకు ఫోన్ నంబర్ కు కాల్ చేయాలని ఆయన తెలిపారు. విద్యార్థులు సానుకూల దృక్పథంతో ఆలోచిస్తే సత్ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను నిశిత తనిఖీ తదుపరి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని, సెల్ ఫోన్స్, వాచీలు, కాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరని ఆయన తెలిపారు. అనంతరం డిగ్రీ, జూనియర్ కళాశాలలో నీట్ పరీక్షా కేంద్రం ఏర్పాటు సౌకర్యాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జిఒ డైరీ ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)



కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యమై కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లా అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ సిటీ క్యాలెండర్, పంచాయ తీ కార్యదర్శుల క్యాలెండర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘ నేతలు రాము నాయక్, మొయిజ్, లక్ష్మీ ప్రసాద్ ,హనుమకొండ సిటి యూనిట్ అధ్యక్షులు ప్రణయ్ కార్యదర్శి పృద్వి పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు అశోక్ కార్యదర్శి నరేష్ జిల్లా నేతలు రాజమౌళి, సురేష్, రాజేష్ ఖన్నా, రాజ్యలక్ష్మి , సింధూరాణి, పావని, శ్రీలత, గోపి కిషోర్, రమేష్, రాజీవ్, అనూప్,అశ్విని, శ్రీనివాస్, సుధాకర్, రజిత ,నిఖిల్, రఫీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యపరంగా శ్రద్ధ వహించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

మహిళలు ఆరోగ్యపరంగా శ్రద్ధ వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రీడల పోటీల ను హనుమకొండ కలెక్టరేట్ లోని టీజీవో భవన్ లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంబించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ టిజిఒనిరంతరం కుటుంబ సభ్యుల క్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఉంటుందని,స్ట్రెస్ రిలీఫ్ కావడానికి ఆటలు,పాటల పోటీలు నిర్వహించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.టిజిఒ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు, జిల్లా అధికారులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు రాం రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్, సహ అధ్యక్షుడు అనురాధ, నీరజ, హనుమకొండ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, రాజేష్ కుమార్, మాధవి, శ్రీలక్ష్మి, శ్రీ ప్రియ, చేతన, హేమలత, కిరణ్మయి, హేమలత, తన్మయి, అరుణ, పవిత్ర, జయంతి లు హాజరయ్యారు.

## విమానాశ్రయ అధికారులను అడ్డుకున్న భూ నిర్వాసితులు



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: మామునూరు ఎయిర్ పోర్టు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మంగళవారం సర్వే కోసం వెళ్లిన అధికారులను మామునూరు విమానశ్రయ భూ నిర్వాసిత రైతులు అడ్డుకున్నారు. అనంతరం ఆర్డీవో సత్యపాల్, రెవెన్యూ అధికారి బండి నాగేశ్వర్‌రావుతో వారు వాగ్వాదానికి దిగారు. దీంతో రంగంలోని దిగిన పోలీసులు వారిని అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేశారు. కాని గుంటూరుపల్లె, నక్కలపెల్లి, గడిపెల్లి, నల్లకుంట గ్రామస్థులంతా వరంగల్ నెక్కొండ జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. విమానాశ్రయ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు సరైన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎయిర్‌పోర్టు నిర్మాణంలో రెండు మండలాలను కలిపే రోడ్డును తాము కోల్పోతున్నామని, తమకు కొత్త రోడ్డు నిర్మించి భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ వ్యాల్యూ ప్రకారం నష్టపరిహారం చెల్లించే దాక భూములు ఇవ్వమన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు ఉద్యోగం కల్పించాలని కోరారు. ఇదే విషయమై పరకాల ఎమ్మెల్యేతో మాట్లాడగా మీకు రోడ్డు లేదు ఏం లేదంటూ దురుసుగా మాట్లాడారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా తెలంగాణ రాష్ట్ర విజ్ఞప్తి మేరకు మామునూరు ఎయిర్ పోర్టు ఆపరేషన్స్‌కి కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు ఇటీవలె ఉత్తర్వులు జారీ చేశారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో ఎయిర్ పోర్టు ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం రామ్మోహన్ నాయుడు జీఎంఆర్‌తో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభ్యర్థన మేరకు జీఎంఆర్ కూడా ఒకే చెప్పింది. ఈ క్రమంలోనే మామునూరు ఎయిర్ పోర్టు పనులు చేపట్టేందుకు పౌర విమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్ పోర్టు ప్రతిపాదిత స్థలంలో అధికారులను సర్వే చేపట్టాలని ఆదేశించింది.

## విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని, వారితో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలను నూతన ఆవిష్కరణలుగా మార్చాలని ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి అన్నారు. హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ శివారు లోని ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాలలో మంగళవారం విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృతజనాత్మక ఆలోచనలను నూతన ఆవిష్కరణలుగా మలచాలని, భవిష్యత్‌లో వారు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి, దేశానికి మంచి పేరు తేవాలని ఆశిస్తూ ఆశీర్వదించారు. నిత్య జీవితంలో ఎదురయ్యే పరిస్థితులను విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని వాటిని నియంత్రించడానికి పరిష్కార మార్గాలను చూపే విధంగా ఈ ప్రదర్శన ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల పరికరాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సీహెచ్ హారిక భగవాన్‌రెడ్డి, అకాడమిక్ ఇన్‌ఛార్జి వాసుదేవరెడ్డి, గణిత, సైన్స్ విభాగానికి చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్

**ప్రజాపక్షం/గూడూరు:**మహబూబాబాద్ జీల్లా గూడూరు మండల వ్యాప్తంగా నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు మొదలుకానున్నాయి. ఈ సందర్బంగా ఈ నెల 5 నుండి 20 తేది వరకు జరగనుండగా ఉదయం 8;30 నుండి 12;30 వరకు గూడూరు లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో జరుగనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

ఈ సందర్బంగా ఇంటర్మీడియంట్ పరీక్ష కెంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని గూడూరు ఎస్ఐ తెలిపారు.

## బంగారు గొలుసుల దొంగలు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఏడుపాయల ఆలయ పరిసర ప్రాంతంలో ఆటోలో కొందరు వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తున్నట్లు గమనించిన పాపన్నపేట పెట్రోలింగ్ పోలీసులు పట్టుకోవడానికి వెళ్లగా వాళ్ళు పారిపోవడానికి ప్రయత్నం చేయగా పోలీసులు వారిని వెంబడించి పట్టుకొని విచారించగా ఏడుపాయలు ప్రాంతంలో నీదిరిస్తున్న మహిళల మెడల నుండి బంగారు ఆభరణాలను దొంగలించామని, ఒప్పుకోవడంతో వారి సమాచారం మేరకు గతంలో ఫిర్యాదు చేసిన కేసులు ఆధారంగా పరిశీలించగా 12 తులాల బంగారము సుమారు 8లక్షల విలువగల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని వారు ఉపయోగించిన ఆటోను పాపన్నపేట పోలీస్ స్టేషన్ కు తరలించి నేరస్తులైన రంగంపేటకు చెందిన వడ్డే యాదయ్య, శివ్వంపేటకు చెందిన మక్కని నవీన్, ఉప్పరి సాయికుమార్, ఆలకుంట నరేష్, మక్కని పవన్, వడ్డే శ్రీకాంత్, శివ్వంపేట వడ్డే నర్సింలు, చిన్న ఘనపూర్ పట్టుకొని అరెస్ట్ చేశారు. వీరు గతంలో సంగారెడ్డి రూరల్, హత్నూర, కౌడిపల్లి, కొల్చారం, శంకరంపేట, కొండాపూర్, పుల్కల్ , పోలీస్ స్టేషన్ పరిధిలలో వివిధ చోరీలలో వీరు నిందితులుగా ఉన్నట్లు వారు వెల్లడించారు.

**పట్టుకున్న పోలీసులకు రివార్డులు**

ఏడుపాయల దొంగతనం కేసులను ఛేదించిన పోలీసులను జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అభినందించి, రివార్డులను అందజేశారు. రివార్డు తీసుకున్న వారిలో మెదక్ రూరల్ సిఐ, రాజశేఖర్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, పాపన్నపేట ఎస్సై సారా శ్రీనివాస్, ఏఎస్ఐ లు గాలయ్య, సంఘన్న, పోలీసులు దుర్గ ప్రసాద్, యాదగిరి, వసంతరావు, విజయ్ కుమార్, నర్సింలు, నిర్మల, సిసిఎస్ పోలీసులు దస్తయ్య, ప్రశాంత్, చిట్టి బాబు, ఐటీ కోర్స్ విజయ్, వెంకట్ గౌడ్, మహేందర్, ఏఆర్‌పిసి అనిల్, హోంగార్డ్ మధు గౌడ్ ఉన్నారు.

## నెక్కొండ పిఎసిఎస్ ఇన్‌చార్జిగా కీరు నాయక్



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పిఎసిఎస్ పర్సనల్ ఇంచార్జిగా గూగులోతు కీరు నాయక్ (అసిస్టెంట్ రిజిస్టర్) వరంగల్ లో పని చేస్తున్న కీరు నాయక్ ను ప్రభుత్వం నియమించింది. ఆయన బాధ్యతలు స్వీకరించారు కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో మోడెం సురేష్, పిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**ప్రజాపక్షం/గూడూరు:**మహబూబాబాద్ జీల్లా గూడూరు మండలం అయోధ్యపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల భూపతిపేట ఎంపి యుపిఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది.ఈసందర్బంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వెషధారన చేసుకుని పాఠాలు చెప్పే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు విద్యార్థులకు ఉపాద్యాయులు వలె పాఠలు బోధించారు.పప్రధానోపాధ్యాయులుగా నవ్య ఎంఈఓగా నిశాంత్ డీఈవోగా సిద్దార్థ పీడీగా చరణ్ తెజ ఉపాద్యాయులుగా అనిల్ చరణ్ రవీందర్ ఝాన్సీ కావ్య అక్షిత స్ఫూర్తి స్పందన సంజనలు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోల్లం గోపి చే బహు మతులు ప్ర దానం చేశారు.పాఠశాల ఉపాద్యాయులు డాక్టర్ చింతనూరి కృష్ణమూర్తి నీరజ మమత వసంత రమేష్ కీర్తి మల్లారెడ్డి పాల్గోన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్షణ



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్న సందర్భంగా మద్యం సేవించి వాహనం నడిపీన వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డ యసల ప్రభాకర్ అనే వ్యక్తిని నర్సంపేట న్యాయస్థానంలో హాజరు పరుచగా న్యాయమూర్తి మూడు రోజుల సాధారణ జైలు శిక్షతోపాటు 1000 రూపాయల జరిమాన విదించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,వాహన చోదకులు తప్పనిసరిగా సరైన కాగితాలు, హెల్మెట్ ధరించి, ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడప కూడదని ఆయన అన్నారు.

# రేణుక ఎల్లమ్మకు మొక్కులు సమర్పించుకున్న కడియం



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో గౌడకులస్తుల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయం,జమదగ్ని శ్రీకంఠమేశ్వరస్వామి ,సూరమాంబ దేవీ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో బాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి ముఖ్యఅథిధిగా హాజరయ్యారు.ఈసంధర్భంగా ఆలయకమిటీ సభ్యులు,గౌడ కులస్తులు,గ్రామనాయకులు డప్పు చప్పుల్లు,వివిధ రకాల వాయిద్యాలతో స్వాగతించి వేదపండితుల మంత్రోచ్చారణలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజాకార్యక్రమంలో పాల్గొని ఎల్లమ్మతల్లి దీవెనతో గ్రామ ప్రజలు,మండల ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా తులతూగుతూ,పాడిపంటలతో,అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని ప్రార్ధించారు ఈసంధర్భంగా ఆలయకమిటీ సభ్యులు ఎంఎల్ఎ కడియం ను శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో గ్రామమాజీ సర్పంచ్ గోదల రాజిరెడ్డి,మాజీ కుడా డైరెక్టర్ బిల్ల యాదగిరి,కమిటీ సభ్యులు కత్తి సుధాకర్ గౌడ్,ఉపాధ్యక్షుడు కమ్మగోని ప్రభాకర్ గౌడ్,మాజిఎంపిటిసి వెంకటేశ్వర్లు గౌడ్,గ్రామస్తులు,అర్చకులు గౌడకులస్థులు వివిధరకాల కళాకారులు తదితరులు పాలొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్ స్వయం పరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/దుగ్గొండి:** మండలంలోని రేఖంపల్లి లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యార్థులే ఉపాధ్యాయులై వివిధ సబ్జెక్టుల్లో బోధించారు. కాగా విద్యార్థులు తమ పాత్రను ఎంతో ఉత్సాహంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కొప్పుల విజేందర్ అనిత తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులను కరస్పాండెంట్ సన్మానించారు. తరగతి గదిలో ఏవిధంగా పాఠాలను బోధించాలనేది, ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అలాంటి వృత్తిని ఒక రోజు పోషించడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలిగా బూరగోని నేహా, ఉపాధ్యాయులగా కైరిక సహస్ర, గోనె ప్రవస్తి, గుండెబోయిన అమృత, గుగులోతు వైష్ణవి, మొగిలి సాత్విక, కొనుకటి మైత్రి, శ్రీపతి విజయ్, దామెర ఎబినేజర్ మణికంఠ, ముదురుకోల ప్రణయ్, బీమ్ బీరే సుశాంత్, గాదం వరుణ్, బోయిని రాంచరణ్, భోజ హర్షవర్ధన్, నామాల అభిలాష్, గోర్కటి శ్రీజన్ వ్యవహరించగా పాఠశాల ఉపాధ్యాయ బృందం గుండె రాధిక, ముదురుకోల శ్రావణి, నల్ల మానస, దుడ్డె జీవన్, నాంపల్లి కొమురయ్య, సొల్లేటి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## యుపిహెచ్‌ఎస్సీలో ఘనంగా ఆశ డే



**ప్రజాపక్షం/హసన్ పర్తి:** మండలం కేంద్రంలోని యుపిహెచ్‌ఎస్సీ లో మంగళవారం ఆశ డే సందర్భంగా హనుమకొండ జిల్లా డిఎంహెచ్‌ఓ అప్పయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా జాతీయ కార్యక్రమాలు అయినా ఎన్సీడీ, లేప్రసి, ఇమ్యూనైజేషన్ , టీబీకార్యక్రమాల గురించి దిశా నిర్దేశం చేస్తూ 30 సంవత్సరములు పైబడిన వారిని 100శాతం స్క్రీనింగ్ చేయాలని, అలాగే బిపి షుగర్ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు తగిన ఫాలో ఆఫ్ సేవలు అసంక్రమిత వ్యాధుల పైన తగిన అవగాహన కల్పించాలన్నారు.ప్రోగ్రామ్స్ అన్ని తూచా తప్పకుండా చేయాలని ఆశలకు, ఏఎన్ ఎం లకు వివరించారు. ఈ కార్యక్రమంలో పి ఎస్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్ భార్గవ్, కృత్తిక, డాక్టర్ సురేష్ , బి హెచ్ న్ మేరీ,హెల్త్ సూపర్వైజర్ లు లచ్చులు, విప్లవ,పార్మిస్ట్ రజిత, ఎల్. టి జనార్ధన్, స్టాఫ్ నర్స్ విజయ కుమారి,హెల్త్ అసిస్టెంట్ ఇంద్రారెడ్డి, సంతోష్,మోసిన్, ఏఎన్ఎం లు కల్పన, స్వరూప, ధారా బాయి, ఆశా లు పాల్గొన్నారు.

# జనాభా ప్రకారం ఎస్‌సి వర్గీకరణ సరిచేయాలి

### ఎంఆర్‌పిఎస్ జాతీయ పోలీట్ బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాదిగ



ప్రజాపక్షం / వేలేరు : ఎస్‌సీవర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ షమీం అక్తర్ నివేదికలో ఉన్నలోపాలను సరిచేసి ఎస్‌సీలలోని అన్నికులాలకు జనాభా దామాషా ప్రకారం ఎస్‌సీ వర్గీకరణ సరిచేసి మాదిగ, మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్‌లు అందేలా చూడాలని జాతీయ పోలీట్ బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాదిగ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎంఆర్‌పిఎస్ మండలఅధ్యక్షుడు హనుమకొండ మనోజ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన లక్ష డప్పుల కళాప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా హాజరై మాట్లాడారు,ఎస్‌సీ వర్గీకరణ కోసం మంద క్రిష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్ల సుధీర్ఘ పోరాటంలో బాగంగా సుప్రీం కోర్టు తీర్పును ఇవ్వగా తీర్పుననుసరించి తెలగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటగా రిజర్వేషన్లు అమలు చేస్తానని చెప్పి మాదిగలకు 11శాతం రావాల్సి ఉండగా 9 శాతం మాత్రమే వచ్చేటట్టు చేసిందని దాన్ని వెంటనే సవరించి మాదిగల జనాభా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.త్వరలో జరుగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని లేని యెడల మంద క్రిష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మరో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ ఉమ్మడి ఎస్‌సీలను మూడు గ్రూపులుగా కాకుండా పాతపద్దతిలోనే ఎబిసిడిలుగా వర్గీకరణ చేయకపోతే ఎంఆర్‌పిఎస్ ఆద్వర్యంలో మరోమారు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్‌మాదిగ,ఎంఎస్‌పి జిల్లా అధికార ప్రథినిధి గంగారపు మాదిగ,సింగపురం జగన్, హనుమకొండ మనోజ్‌కుమార్, కనుకం రాజయ్య, చాద కుమార్, రామంచ యేసు, కొయ్యడ భాస్కర్, అందె ప్రకాష్, రాచపెల్లి కొమురయ్య డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

### బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/ నర్సంపేట:** రైతులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వమని, రుణమాఫీ, వడ్ల బోనస్,రైతు బీమా పథకం ఎగవేతకు కాంగ్రెస్ కుట్ర పన్నుతోందని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా రైతులకు చెల్లించవలసిన రూ. 438 కోట్ల వడ్ల బోనస్ ఎగవేతకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. రైతులు బోనస్ పైసలు అడుగుతున్నారని వడ్ల కొనుగోలు కేంద్రాలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, కౌలు రైతుల విచారణ పేరు మీద కాలయాపన చేస్తున్నారు. నర్సంపేట నియోజకవర్గనికి మంజూరైన రెండో విడత పంట నష్టపరిహారం 2630మంది రైతులకు డబ్బులు చెల్లింపు జరగలేదు. రెండు లక్షల లోపు రైతుల రుణమాఫీ ఇంకా అసంపూర్తిగానే మిగిలి ఉంది. రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొని రైతులు అల్లాడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం ఢిల్లీ యాత్ర చేస్తున్నారు. రైతు బీమా కోసం ఎల్ఐసీ ప్రీమియం చెల్లించలేదని, రూ. 750 కోట్లకు పైగా బకాయిలు పెండింగ్ పెట్టిందన్నారు. రేవంత్ రెడ్డి అసమర్థ పాలన వల్ల ఇప్పటికే 476 మంది రైతులు మరణించారని, మరణించిన రైతులకు రైతు బీమా కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. రాష్ట్రంలో దాదాపు 3 వేల రైతు కుటుంబాలకు రైతు భీమా పరిహారం అందలేదన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడొద్దని కేసీఆర్ ప్రభుత్వం రూ.5 లక్షల రైతు బీమా పరిహార పథకాన్ని ప్రవేశపెట్టి, 40 లక్షల రైతులకు ప్రతీ సంవత్సరం ఆగస్టు నెలలో రూ.1,450 కోట్ల ప్రీమియం చెల్లించేదన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సుమారు రూ.750 కోట్ల బకాయిలు పెండింగ్ పెట్టారన్నారు. సకాలంలో ప్రీమియం చెల్లించనందు వలన రైతు బీమా మంజూరు ఆలస్యం అవుతుందన్నారు. ఒక వైపు కాంగ్రెస్ తెచ్చిన కరువుతో జనాలు గోస పడుతుంటే కనీసం వారు చనిపోయాక రైతు బీమా కూడా ఇవ్వట్లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఉల్లాసంగా స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు



**ప్రజాపక్షం/మరిపెడ:** మరిపెడ మండలంలోని వీరారం, మరిపెడ, చిల్లంచర్ల, సీతారాంపురం ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులు ఉల్లాసంగా స్వయం పరిపాలనా దినోత్సవంలో పాల్గొని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులుగా వ్యవహరించి పాఠశాలను నిత్య కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధ్యాయులు పాఠాలు భోదించారు. డిఇఓగా హారిక, ఎంఇఓగా అజ్మీర కార్తీక్, హెచ్ఎంగా చిదుముల సంధ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి నిర్మల, ఉపాధ్యాయులు ఆర్ మధు, ఎం.రవి, పి.జానకి, వి.వెంకట్, పి.అనిల్‌కుమార్, యు. వెంకట్, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాల్‌రెడ్డి గెలుపు పిఆర్‌టియుకి మలుపు

### మరిపెడ మండలాధ్యక్షుడు రమేష్‌రెడ్డి

**ప్రజాపక్షం/మరిపెడ:** నల్గొండవరంగల్‌ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన పింగిలి శ్రీపాల్‌రెడ్డి గెలుపు పిఆర్‌టియు సంఘానికి మలుపులాంటిదని పిఆర్‌టియు టిఎస్ మరిపెడ మండల అధ్యక్ష, కార్యదర్శులు కీసర రమేష్‌రెడ్డి, లింగాల మహేష్‌గౌడ్ అన్నారు. శ్రీపాల్‌రెడ్డి ఎమ్మెల్సీగా గెలుపొందిన సందర్బంగా వారు మాట్లాడుతూ గత నెల రోజులుగా శ్రీపాల్‌రెడ్డి విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పిఆర్‌టియు సంఘ రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులకు, సంఘానికి పట్టుకొమ్మలైన ప్రాథమిక సభ్యులు అందరికీ, ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు అందరికీ పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు పిఆర్‌టియు సంఘం చొరవ తీసుకుంటుందని వారన్నారు.

# ఉన్నత లక్ష్యాలతోనే భవిష్యత్

### తహసీల్దార్ రాజ్‌కుమార్



**ప్రజాపక్షం/సంగెం:** ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటికి తగ్గట్లుగా కష్టపడితే చదివితే భవిష్యత్ బంగారుమయం చేసుకోవచ్చని తహసీల్దారు రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పీఎం గవిచర్ల మోడల్ స్కూల్ మంగళవారం వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తహసీల్దారు రాజ్‌కుమార్, ఎంపీడీఓ రవీందర్, ఎంఈఓ రాములునాయక్ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు ఎంతో కీలకమని అన్ని నిమిషాల్లో మెరుగైన ఫలితాలు సాధించి ఉన్నత చదువులకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, నాటకాలు, బృంద ప్రదర్శనలు ఆకట్టకున్నాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శరత్‌తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీపాల్‌రెడ్డిదే విజయం.. ఉపాధ్యాయులే ఆయన బలం

### పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు గాయత్రి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిథి:** నల్గొండవరంగల్‌ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల బలమే శ్రీపాల్‌రెడ్డి విజయం వరించిందని పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు యద్దనపూడి గాయత్రి అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం నుండి శ్రీపాల్‌రెడ్డి గెలుపు పురస్కరించుకుని జిల్లాలోని బయ్యారం జెడ్‌పిహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో సంబురాలు జరుపుకుని, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా గాయత్రి మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా సంఘ సభ్యులు ప్రతి ఒక్కరూ అలుపెరుగని శ్రమకు, అకుంఠిత దీక్షా ప్రచారానికి నిదర్శనం శ్రీపాల్‌రెడ్డి గెలుపే అందుకు నిదర్శనమన్నారు. ఉపాధ్యాయుల నాయకుడిగా శ్రీపాల్‌రెడ్డి సాధించిన జిఓలను ఉపాధ్యాయులకు తెలియపర్చి ఆయన గెలుపుకు ఉపాధ్యాయులు ప్రత్యక్ష కారకులుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ మహబూబాబాద్‌జిల్లా ఉపాధ్యక్షులు బి.సుధాకర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు జి.మోహన్, ఎన్.శ్రీనివాస్, ఎన్నికల కోఆర్డినేటర్ రామారావు, మండల ఉపాధ్యక్షులు బి.రవి, మాజీ అధ్యక్షులు, మండల మహిళా కార్యదర్శి ఎం.సునీత్,ఉపాధ్యాయులు ఎంవి బి.పల్లవి, ఆర్ శ్రీలత, టి.వనజ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగుర్ల



**ప్రజాపక్షం/వరంగల్ :** ది వరంగల్ డిస్ట్రిక్ట్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగుర్ల వెంకటేశ్వర్లు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరంగల్ నగరంలోని శివనగర్ లో గల ది వరంగల్ డిస్ట్రిక్ట్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్అండ్ సీడ్స్, డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యవర్గం పాత కమిటీ నే తిరిగి ఎన్నుకుంది. ఈ సమావేశంలో ఫర్టిలైజర్స్ అసోసియేషన్ హనుమకొండ, వరంగల్ జిల్లా లోని మండల కార్యవర్గ సభ్యులు,జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వారంతా కలిసి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా నాగుర్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గౌరీ శెట్టి నాగరాజును, కోశాధికారిగా నరసింహారెడ్డిని ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా అరుంధతి పరమే శ్వర్, పున్నమి రాజేందర్ రెడ్డి, సరస్వతి రమేష్, ఆకుల హరేందర్, యామిని వెంక ట్రావు, కిసాన్ సత్య నారాయణ రెడ్డి, గాయత్రి రామచంద్రారెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడిగా పనిచేసిన నాగుర్ల అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణంలో కీలక భూమిక పోషించి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అసోసియేషన్ బిల్డింగ్ ను ఎవరు కని వినీ ఎరుగని రీతిలో నిర్మాణం చేసినందుకు గాను, అసోసియేషన్ ఉన్నతికి పాటు పడినందుకుగాను, అసోసియేషన్ నాయకులంతా అభినందనలు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో నాగుర్ల వెంకటేశ్వర్లు ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్ అండ్ సీడ్స్ డీలర్స్ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి అవిరళ కృషి చేశారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హాయాంలో రాష్ట్ర రుణ విమోచన కమిషన్ చైర్మన్‌గా పని చేసి రైతుల సమస్యలను పరిష్కరించడంలో ఎంతో కృషి చేశారు. ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లును పలువురు అభినందించారు.

## ఆలయ చైర్మన్‌కు మాతృవియోగం



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం చైరమన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు మాతృమూర్తి బెజ్జంకి వెంకటలక్ష్మి మృతిచెందారు. విషయం తెలుసుకున్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వెంకటేశ్వర్లు మాతృమూర్తి వెంకటలక్ష్మి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. దొంతివెంట తెలంగాణ ప్రదేశ్ కాం గ్రెస్ కమిటీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కీ అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మా రెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట న్యాయస్థాన ఏజిపి బండి శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, హనుమాన్ దేవాలయం డైరెక్టర్ దేవర బోయిన వీరస్వామి, లతో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ నేతలు నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, నెక్కొండ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నెక్కొండ మండల సిపిఐ కార్యదర్శి కందిక చెన్నకేశవులు, తదితరులు హనుమాన్ దేవాలయం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు మాతృమూర్తి వెంకటలక్ష్మి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## విద్యార్థులుకు పరీక్ష సామాగ్రీ అందజేత

**ప్రజాపక్షం/గూడూరు:**మహబూబాబాద్ జీల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులుకు పరీక్ష సంబంధించిన సామాగ్రిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్ గౌడ్ మంగళవారం అందించారు.ఈసందర్భంగా ప్రిన్సిపల్ సమక్షంలో జరిగిన ఈకార్యక్రమంలో అయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకుని ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులుకు విద్యాలయానికి గ్రామానికి మంచి పేరు తీపుకురావాలని కోరారు. ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్న తరుణంలో 68 మంది విద్యార్తులుకు అవసరమైన పెన్నులు పరీక్షప్యాడ్లు అందించడం అభినందనీమమని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉపాద్యాయులు అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకలు బూపతి శ్రీను ఉపాద్యాయులు తదితరులు పాల్గోన్నారు.

## మానుకోటలో పిఆర్‌టియు టిఎస్ సంబురాలు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** నల్గొండ,వరంగల్,ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టియు నాయకుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి గెలుపు పట్ల జిల్లా పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు, సబ్యులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ గెలుపు ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. 54సంవత్సరాల కాలంలో పిఆర్‌టియు ఎన్నో జిఓలు సాధించిందని, రాబోయే రోజుల్లో తప్పక మంచి పిఆర్‌సి, పెండింగ్ డిఏల విడుదలకు కృషి చేస్తామని అన్నారు. అలాగే సిపిఎస్ రద్దు, క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు, గురుకుల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జిరో వన్ జీరో ద్వారా వేతనాలు, అశ్రమ పాఠశాల, కెజిబివి, సమగ్ర శిక్ష సిఆర్‌టి ఉద్యోగులకు, మినిమం టైం స్కేట్, ఆరు హామీలను నెరవేర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్య రాంజీనాయక్, కాపరబోయిన సుజాత, ఏఐఎఫ్‌టిఓ జాతీయ ఉపాధ్యక్షురాలు బి.గీత, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కళ్యాం వెంకటరెడ్డి, వై.ఉమాదేవి, కొప్పుల నాగరాజు, గుగులోతు హాల్యానాయక్,కోట కనకయ్య, డి.వెంకన్న, యద్దనపూడి గాయత్రి, శ్యామలాదేవి, లక్ష్మా రెడ్డి, కోట్యానాయక్, చిట్టిబాబు, ప్రవీణ్‌పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ఆశయ సాధనకు కృషి

### ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం / రాయపర్తి :** స్వామి వివేకానందుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ వినతి మేరకు స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. యువత స్వామి వివేకానంద స్పూర్తితో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గజావెల్లి ప్రసాద్, చందు రాము, ఎండీ యూసఫ్, వివేకానంద యూత్ అసోసియేషన్ కమిటీ నాయకులు శ్రీనివాస్,ముప్పిడి మహేష్, బోనగిరి సతీష్‌పాల్గొన్నారు.

## మల్కా కొమురయ్య గెలుపు విద్యార్థుల విజయం



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుండి బిజెపి బలపరిచిన అభ్యర్థి మల్కా కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులందరికి భారతీయ జనతా పార్టీ కమలాపూర్ మండల పక్షాన పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ విజయం ఉపాధ్యాయుల విజయంగా అభివర్ణిస్తూ కమలాపూర్ మండలంలోని స్థానిక విశ్వ భారతి పాఠశాలలో ఉపాధ్యాయులకు తిలకం దిద్ది స్వీట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.... శాసన మండలిలో ఉపాధ్యాయుల తరపున మాట్లాడే గొంతుక మల్కా కొమురయ్య తెలంగాణ ఉద్యమ సమయంలోను, సకల జనుల సమ్మెలో 32 రోజుల పాటు వేలాది మంది ఉపాధ్యాయులతో కార్యక్రమాలు నిర్వహించారు. సిపిఎస్ రద్దుకై ఉపాధ్యాయుల తరపున పోరాటం చేశారు. 11వ పిఆర్‌సి కోసం ఇందిరా పార్కులో ధర్నా నిర్వహించారు. జీవో 317 వలన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడారు. ఆది నుండి ఉపాధ్యాయుల సమస్యల గురించి గళం ఎత్తుతూనే ఉన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు బిజెపి అంకిత భావంతో పనిచేస్తుందని, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి, హన్మకొండ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, సీనియర్ నాయకులు నాసాని రాజు, ఎడ్ల రాజేందర్, ఆడెపు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** విద్యార్థులే ఉపాధ్యాయులై మండలంలోని పర్వతగిరి జెడ్‌పిహెచ్ఎస్‌లో స్వయంపాలనా దినోత్సవాన్ని ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మందుల శ్రీరాములు మాట్లాడుతూ విద్యతోపాటుగా సహపాఠ్యా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి చెందుతాడని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు సృజనాత్మకత పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్,రవి, ఎం.రవికుమార్, ఉమారాణి, ఫిజికల్ డైరెక్టర్ అవారి శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీలత పాల్గొనగా స్వయం పాలనా కార్యక్రమంలో హెచ్ఎంగా సంధ్య, డిఇఓగా బి.రాజ్‌కుమార్, డిప్యూటి డిఇఓగా సౌమ్య, ఎంఇఓగా వైశాలి వ్యవహరించారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ఖానాపూర్:** జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా ఎన్‌డిసి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పోరిక రవీందర్ అన్నారు. మంగళవారం జిల్లా ఎన్‌డిసి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పోరిక రవీందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆశా మీటింగ్‌లో ఆశాలకు, వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. గర్బిణీ స్త్రీల నమోదు, మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధ టీకాల కార్యక్రమాలు, టిబి ప్రోగ్రాంలో కలెక్షన్ ఆఫ్ క్వాలిటీ స్పూటమ్ సేకరించడం వలన ఫాల్స్ పాజిటివ్ ఫాల్స్ నెగిటివ్ ఉండవని తెలిపారు. మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, ఎండాకాలంలో ముఖ్యంగా నీరు కలుషితం వలన టైఫాయిడ్ వస్తుందని ప్రజలను చైతన్య పరచాలని తెలిపారు. 30 సంవత్సరాలు పైబడిన వారికి బిపి, షుగర్ పరీక్షలు చేయాలని నిర్ధేశించిన టార్గెట్ పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి, పల్లె డాక్టర్లు డాక్టర్ కల్పన, డాక్టర్ సునీత, డాక్టర్ రాకేష్, రాజయ్య, హెల్త్ సూపర్‌వైజర్లు దామోదర్ రెడ్డి, దేవిక, స్టాఫ్ నర్స్ చిన్ని, సబిత, ఫార్మాసిస్ట్ శ్రీనివాసచారి, ల్యాబ్ టెక్నిషియన్ వేణుగోపాల్, వైద్య సిబ్బంది కనకలక్ష్మి, పరోషిని, సుజాత, రజిత, జ్యోతి, విజయ, విజయ రాణి, రమ్య, భార్గవి, జ్యోతి, ప్రతిభ, హెల్త్ అసిస్టెంట్లు భాస్కర్, రాంప్రసాద్, బద్రు అన్ని సెంటర్‌ల ఆశాలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాణా ప్రతాప్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆకుల వెంకన్న గౌడ్ కుటుంబాన్ని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి మంగళవారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్, పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి, నర్సంపేట పట్టణాధ్యక్షులు గూడూరు సందీప్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట రూరల్ మండలాధ్యక్షుడు తనుగుల అంబేద్కర్, బిజెవైఎం మాజీ నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్, బిజెపి నాయకులు తాళ్లపెల్లి రాము, తౌటం నిశాంత్, జిల్లా బిజెవైఎం ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను, జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, తదితరులు ఉన్నారు.

## పిహెచ్‌సిలను సందర్శించిన స్టేట్ కన్సల్టెంట్ వినయ్



**ప్రజాపక్షం/ కమలాపూర్:** జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల కోసం స్టేట్ కన్సల్టెంట్ వినయ్ హన్మకొండ జిల్లాలోని పిహెచ్‌సిలను సందర్శించారు. ఇందులో ఉప్పల్, గుండెడు, కమలాపూర్, గూడూరు, అంబాల, కేశవపూర్ పిహెచ్‌సి ల మెరుగుదల కోసం ప్రాంతాలను గుర్తించడానికి క్వాలిటీ అస్యూరెన్స్ ప్రమాణాలు, మౌళిక సదుపాయాలు, సిబ్బంది, సేవలను అతను అంచనా వేశాడు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌హెచ్ఎం ప్రోగ్రాం అధికారి ఎండి. రుకుముద్ధీన్, ఇంచార్జీ జిల్లా నాణ్యత ప్రమాణాల మేనేజర్ సాగర్, ఉప్పల్, కమలాపూర్ పిహెచ్‌సిల మెడికల్ ఆఫీసర్లు, పల్లె దవాఖానా డాక్టర్ సంయుక్త, డాక్టర్ మాధవి, మెడికల్ స్టాఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనమంటే ప్రేమ...చెట్లు అంటే ప్రాణం...!

25 చెట్లకు ప్రాణం పోసిన హరిత ప్రేమికుడు

ఆదర్శంగా నిలుస్తున్నా మాజీ కౌన్సిలర్ సమియోద్దీన్

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :పచ్చదనం అంటే ప్రేమ...చెట్లు, మొక్కలన్నా అతనికి ప్రాణం.పచ్చదనాన్ని పెంపొందించేందుకు శాయశక్తులా కృషి చేసే గొప్ప మనసున్న హరిత ప్రేమికుడు, 25 చెట్లకు ప్రాణం పోసి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నా మెదక్ పట్టణానికి చెందిన 11వార్డు తాజా మాజీ కౌన్సిలర్ సమియోద్దీన్ పై ప్రజాపక్షం ప్రత్యేక కథనం.



**పచ్చదనమంటే ప్రేమ...చెట్లు అంటే ప్రాణం..!**

ఐదు సంవత్సరాలు 11వ వార్డు కౌన్సిలర్ గా ప్రజలకు సేవలు అందించిన మాజీ కౌన్సిలర్ సంయుద్దీన్ కు పచ్చదనమంటే ప్రేమ... చెట్లు అంటే ప్రాణం. ఐదేళ్ల కాలంలో ప్రజాసేవతో పాటు హరితహారానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడు. తన వార్డులోని ఎంఎన్ కెనాల్ పరిధిలో వందలాది మొక్కలు, చెట్లు నాటి పచ్చదనాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించాడు. సొంతగా డబ్బులు ఖర్చు చేసి పూల మొక్కలు, ఔషధ మొక్కలు, నీడని ఎక్కువగా ఇచ్చే పచ్చని చెట్లు పెంచి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.

**25 చెట్లకు ప్రాణం పోసిన హరిత ప్రేమికుడు**

మెదక్ జిల్లా కేంద్రంలో రెండు నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. పట్టణంలో రెండు చోట్ల రోడ్డు వెడల్పు చేసి పెద్ద సర్కిల్ ఏర్పాటు చేయనున్నారు. అందులో భాగానే రోడ్డు డివైడర్ మధ్యలో ఉన్న చెట్లను తొలగించి పనులు చేసేందుకు సిద్ధమయ్యారు. అది గమనించిన తాజా మాజీ కౌన్సిలర్ సంయోద్దీన్ 25 చెట్లకు ఎలాగైనా ప్రాణం పోసి బతికించాలని నిర్ణయించుకున్నారు. ఆలోచన వచ్చింది తరువాయి తన సొంత డబ్బులు వెచ్చించి జెసిబి, ట్రాక్టర్, ఆటోల సహాయంతో చెట్లను తీసి తరలించారు. 11వ వార్డులో వెంకట్రావు నగర్ కాలనీ, హనుమంతరావు నగర్ కాలనీ, వార్డు పరిధిలో ఉన్న పార్కులలో చెట్లను నాటి వాటికి జీవం పోశారు. మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవడంలో సమియోద్దీన్ చేస్తున్న కృషిని పట్టణ ప్రజలు ప్రశంసిస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# విద్యార్థులే... ఉపాధ్యాయులైన వేళ



ప్రజాపక్షం/గజ్వేల్:వర్గల్ మండలం గుంటిపల్లి ఎంపియుఎస్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఘనంగా నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా సతీష్, మండల విద్యాధికారిగా శశాంక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వర్ష వ్యవహారించారు. కాగా ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు నిర్మలా దేవి, గురువులు శ్రీధర్ రెడ్డి, రాజు, శారదా పర్యవేక్షించారు.

# విద్యుత్ షాక్‌తో మరణించిన వారికి 15 లక్షలు ఇవ్వాలి



ప్రజాపక్షం/పాపన్నపేట:విద్యుత్ ప్రమాదాల వల్ల రైతులు మృతి చెందుతే వారి కుటుంబాలకు అందిస్తున్న ఐదు లక్షల పరిహారాన్ని 15 లక్షల రూపాయలకు పెంచాలని విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్ల శశిధర్ రెడ్డి సూచించారు. మంగళవారం భాగ్యనగరంలోని విద్యుత్తు నియంత్రణ మండలి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ నాగార్జున కు పలు సూచనలు అందజేశారు. రైతులు కోరిన వెంటనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను వెంటనే బిగించాలని మోటార్ల కాడ మీటర్లు బిగించ వద్దని ఆయన సూచించారు. సంగారెడ్డి పట్టణంలో ఉన్న విద్యుత్తు స్టోర్ ద్వారా మెదక్ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే మెదక్ పట్టణంలో విద్యుత్తు స్టోర్ ను నెల కోల్పోవాల్సిందిగా ఆయన కోరారు.

# ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో మంగళవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, సహకారంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని గ్రామ తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో స్థానిక ఎమ్మెల్యే సిసి రోడ్డు పనులకై 30 లక్షల నిధులు మంజూరు చేయడంతో రోడ్డు పనులు ప్రారంభించామన్నారు. గ్రామంలో గ్రామ ప్రజల సమస్యని పరిష్కరించి సీసీ రోడ్డు పనులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావులకు గ్రామస్తుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు నాగరాజు, భాస్కర్, కిషన్, స్వామి, సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ల ముందస్తు అరెస్టులు



ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల అంగన్వాడీ టీచర్లను మంగళవారం ఉదయం పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం పెంచాలని ధర్నాకు వెళ్తున్న క్రమంలో పోలీసులు అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం దారుణం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న వేతనాలే వస్తున్నాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన అంగన్వాడీ టీచర్లకు18 వేల వేతనాన్ని పెంచుతామని చెప్పి నేటికి నెరవేర్చలేదన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడి టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అరుణశ్రీ, రేణుక,దుర్గేశ్వరి, మణెమ్మ, సుధా, సునీత, వీణ, రామలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# చల్మెడ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా అవతారమెత్తి తరగతులకు వెళ్లి పాఠాలు బోధించారు. తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు చెప్పడం వల్ల తమకు కలిగిన అనుభూతి మరువలేనిదని విద్యార్థులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మంచి విద్యార్థులుగా రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తామన్నారు. కలెక్టర్ గా శ్రీనాథ్,హెచ్ఎం గా స్రవంతి, డిఈవోగా యశ్వంత్ గౌడ్, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిజిహెచ్ఎం యాదగిరి, ఉపాధ్యాయులు వేణు గోపాలరావు, ఉమ్లా, రామ్మోహన్, యాదగిరి రెడ్డి, నివేదిత, రజిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులపై ఉన్న దృష్టి సమస్యలపై ఎందుకు లేదు

- మహేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/శివ్వంపేట : అంగన్‌వాడీ టీచర్ల అరెస్టులపై ఉన్న దృష్టి సమస్యల పరిష్కారంలో ఎందుకు లేదని సిఐటియూ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సమస్యలపై అంగన్‌వాడీ టీచర్లు హైదరాబాద్ వెళ్తుండగా ఉదయం అంగన్‌వాడీ టీచర్లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అరెస్టు చేసిన అంగన్‌వాడీ టీచర్లను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సరిత, సుగుణ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా అవతారమెత్తి తరగతులకు వెళ్లి పాఠాలు బోధించారు. రోజు టీచర్లు పాఠాలు చెబితే విద్యార్థుల అల్లరి వల్ల కలిగే అసౌకర్యాన్ని ఈ సందర్భంగా తాము ప్రత్యక్షంగా తెలుసుకున్నామన్నారు. భవిష్యత్తులో మంచి విద్యార్థులుగా రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తామన్నారు. ప్రతిభ చూపిన ఉపాధ్యాయ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శ్రీ సల్లారపు పద్మా రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. హెచ్ఎం గా మదీహా, డిఈవోగా రామ్ చరణ్, ఎంఈఓగా శశి కుమార్ వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా నాహేద, రాణా, సాదిక్ నరేందర్, రోహిత్ అరవింద్, రహీమ్, అజయ్, జిశాన్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్ శ్రీమతి సుకన్య, నరేష్ చంద్రకాంత్, కుమారస్వామి షాదుల్లా పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా మహిళల బోనాల ఊరేగింపు



ప్రజాపక్షం/గజ్వేల్: వర్గల్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు వైభవంగా జరుగుతుండగా, మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహామునికళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలను ఊరేగించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన కళ్యాణ వేదికపై అధిష్టింపజేశారు. అనంతరం రెండు గంటల పాటు జరిగిన కళ్యాణ మహోత్సవంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. కాగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, నిర్వహించారు. ఆయితే గ్రామాల్లో ప్రకృతికి ప్రతిరూపాలుగా గ్రామదేవతలను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తుండగా, అమ్మవారి ఆశీస్సులతో పిల్లా పాపలు సంతోషంగా ఉంటారని, పాడి పంటలు సంవృద్ధిగా పండుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతిఏటా ఉత్సవాలు నిర్వహిస్తుండగా, గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తాళ్ల ప్రభుదాస్ గౌడ్, మక్తాల యాదగిరి గౌడ్, గజ్వేల్ బాల్ కిషన్ గౌడ్, కొండల్ గౌడ్, మహేందర్ గౌడ్, జహంగీర్ గౌడ్, తౌటి కిష్టయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు మాజీ జెడ్పిటిసి తాళ్ల సుధారాణి ప్రభుదాస్ గౌడ్ పేర్కొన్నారు.

# గ్రామాలలో ఎరులై పారుతున్న మద్యం



ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని కిరాణం దుకాణం లో మద్యం అమ్ముతున్నారు. గ్రామాలలో బెల్ట్ షాపులు అధికంగా కొనసాగుతున్నాయి. వివిధ గ్రామాలలోని మహిళలు తెలి పారు. వచ్చిన డబ్బులు మద్యానికి ఖర్చు చేస్తున్నారని అంటున్నారు. ఈ మద్యం వలన కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. మద్యానికి బానిసలైన వారు డబ్బులు లేక ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇంత జరిగినప్పటికీ ఎక్సైజ్ అధికారులు వైన్స్ యజమానుల వద్ద మామూలు మత్తులో కొరుక్కుపోయారు. నర్సాపూర్ పట్టణంలో ఉన్న వైన్స్ దుకాణం దారులు సిండికేట్ గా ఏర్పడి గ్రామాలలో ఉన్న బెల్ట్ షాపులకు ఒక షాపు నుండి పద్యం అమ్ముతున్నారని పలువురు అంటున్నారు. ఈ విషయాన్ని ఎక్సైజ్ అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో క్వాటర్ పై 20 రూపాయలు బీరు బాటిల్ పై 20 నుండి 30 రూపాయలు తీసుకుంటున్నారని అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయం ఎక్సైజ్ అధికారి ని వివరణ కోరగా గ్రామాలలో మద్యం పట్టుబడితే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ పద్మ తెలిపారు.

# కొమురయ్య విజయంతో బిజెపి నాయకులు సంబరాలు



ప్రజాపక్షం/నర్సాపూర్: టీచర్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి కొమురయ్య ఘన విజయం సాధించినదున నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ నాయకులు సంబరాలు టపాకాయలు కాలుస్తూ స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒబిసి రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్, రాష్ట్ర బిజెపి ఓబిసి ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్ గౌడ్, జిల్లా జిఎస్ రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ రమణారావు, మండల అధ్యక్షుడు నీలి నాగేష్, నీరుడు చంద్రయ్య, జిల్లా నాయకులు రామ్ రెడ్డి, బాదే బాలరాజ్, సంఘసాని రాజు, రాములు నాయక్, ఓంకార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మదన్ రెడ్డిని పరామర్శించిన సిడిసి మాజీ చైర్మన్ దుర్గారెడ్డి

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** శాస్త్ర చికిత్స చేసుకొని హాట్ హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ చెయ్ కోరుకుంటున్న నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డిని హైదరాబాద్ స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య యోగాక్షేమాలను అడిగి తెలుసుకున్న సిడిసి మాజీ చైర్మన్ దుర్గారెడ్డి ఆయన వెంట మాజీ ఎంపీపీ రుద్రప్ప యువ నేతలు నాయకులు పోల నవీన్, మంగల్పర్తి సందీప్ నాయకులు సంగప్ప పాల్గొన్నారు.

## రేగోడు బస్సును పునరుద్ధంచండి సారు

**ప్రజాపక్షం/రేగోడ్:** జిల్లా కేంద్రం మెదక్ వెళ్లేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు మెదక్ డిపోకు చెదిన బస్సు ఉదయం సాయంత్రం మెదక్ నుంచి పెద్ద శంకరంపేట రేగోడు వరకు రెండు ట్రిప్పులు నడిపించే వారని రద్దు చేయడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు మెదక్ ఉన్నత అధికారుల దగ్గరికి కోర్టుకు వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించాలని రేగోడు మండల ప్రజలు కోరుతున్నారు.

## వైభవంగా ఎల్లమ్మ బోనాలు

**ప్రజాపక్షం/పాపన్నపేట:**మండల కేంద్రమైన పాపన్నపేటలో కనుల పండగగా ఎల్లమ్మ పండగ నిర్వహించారు. మంగళవారం పాపన్నపేటలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాల పండుగ నిర్వహించారు. ఉదయం నుండే అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వారి వారి మొక్కలు చెల్లించుకున్నారు. సాయంత్రం డప్పు చప్పులతో యువకుల నృత్యాలతో, పోతరాజుల విన్యాసాల మధ్య, టపాసులు కాలుస్తూ, బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మండల మెడికల్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల మెడికల్ అసోసియేషన్ నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. మంగళవారం మండల కేంద్రంలో మండల మెడికల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా మునగాల ఉమా ప్రకాశ్, అధ్యక్షునిగా ఏల సోమసుందర్, ఉపాధ్యక్షునిగా కౌరగాని చరణ్, ప్రధాన కార్యదర్శి చింతకింది మహేష్, కోశాధికారిగా అనంతుల సురేష్, కార్యవర్గ సభ్యులుగా పంతం అశోక్, మాశెట్టి గౌతమ్, దుబ్బాక శ్రీనివాస్, బీసు ఉదయ్‌కుమార్, మహేశ్వరం వెంకటేష్, బమ్మెర శ్యామ్‌లను మండల మెడికల్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండు సుధాకర్, కొంగ సతీష్, మామిడాల మణి ప్రసాద్, మహేశ్వరం వెంకటేష్, పెండెం శ్రీను, గుమ్మడవెల్లి ఎలేందర్, శ్రీకాంత్, నల్ల వీరస్వామి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** 120 గ్రాముల ఎండు గంజాయి పోలీసులు స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ హమీద్ తెలిపిన వివరాల ప్రకారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పోచన్నపేటకు వెళ్లే దారిలో విద్యుత్ సబ్‌స్టేషన్ వెనుకాల గంజాయి సేవిస్తున్నారన్న సమాచారం మేరకు అక్కడకు వెళ్లగా రూ.6వేల విలువగల 120 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిందితులు కొల్లూరు దుర్గాప్రసాద్, కొల్లూరు సంజీవ్‌కుమార్, ముద్దంగుల ఆంజనేయులును అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఎవరైనా గంజాయి సేవించినా అక్రమ రవాణా చేసినా వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. గంజాయి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ అబ్బయ్య, ఎస్ఐ హమీద్, కానిస్టేబుల్స్ రాకేష్, తిరుపతి, తిరుపతిరెడ్డి, వినయ్‌లను ఏఎస్పీ పండరి చేతన్ నితిన్ అభినందించారు.

## సదాశివపేట రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/ సదాశివపేట :** సదాశివపేట శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రాంగణంలో రోటరీ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా రోటరీ క్లబ్ మొయినాబాద్ ప్రధాన కార్యదర్శి డింపుల్ అగర్వాల అధ్యక్షుడు చిరంజీవి సలుజా డిస్ట్రిక్ గవర్నర్ ఉదయ్ పిలాని రామ్ ప్రసాద్ శరత్ చౌదరి రాజశేఖర్ హాజరయ్యారు. అనంతరం రోటరీ క్లబ్ సదాశివపేట అధ్యక్షులుగా ప్రభు ,ప్రధానకార్యదర్శిగా అశోక్ కుమార్, జాయింట్ సెక్రటరీ గా ప్రవీణ్ కుమార్ ,మెంబెర్ విప్ చైర్ చీల మల్లన్న ఫౌండేషన్ చైర్ డి.వినోద కుమార్, సర్వీస్ ప్రాజెక్ట్ డా. చంద్రశేఖర్ సభ్యులుగా రాజాకుమార్, ముద్రపురం రజిని , శరత్‌చంద్ర, అన్నపూర్ణ, రాజ నరేందర్ నాగరాజు ,డా మాలతి లత, డా. రామకృష్ణ, కృపకర్, రామకృష్ణ రెడ్డి, రాచన్న ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ శిశు మందిర్ పాఠశాలలో 3 లక్షలతో నూతన మరుగుదొడ్లు నిర్మించి వాటిని ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథి ఉదయ్ పిలాని జిల్లా గవర్నర్, శరత్‌చంద్ర చౌదరిలు మాట్లాడుతూ సమాజ సేవే లక్ష్యంగా రోటరీ క్లబ్,లు పనిచేస్తాయని అందులో భాగంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల అభివృద్ధికి తర్వలో నూతన తరగతి గదుల నిర్మాణానికి సుమారు 50 లక్షల రూపాయలు రోటరీ క్లబ్ సదాశివపేట ఆద్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో మరెన్నో స్వచ్చంద సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## చాకరిమెట్ల హుండీ ఆదాయం రూ. 5,75,876



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల పరిధిలోని చాకరిమెట్ల శ్రీసహాకార ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం దేవాదాయశాఖ ఇన్సిపెక్టర్ రంగారావు ఆధ్వర్యంలో గత ఐదు నెలల హుండి ఆదాయాన్ని లెక్కించారు. మొత్తం రూ. 5లక్షల75వేల876 రూపాయలు వచ్చాయని ఫౌండర్ ఛైర్మన్ ఆంజనేయశర్మ, ఈఓ సార శ్రీనివాస్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణరావు, నర్సింగరావు, హరిసింగ్‌నాయక్, నరహరి, భక్తులు, రాజరాజేశ్వరి సేవా సమితి గ్రూప్ సభ్యులు ఉన్నారు.

## గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో పద్మ దేవేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/పాపన్నపేట:** పాపన్నపేట మండలం పరిధిలోని చిత్రియాల్ లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మంగళవారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో చిత్రియాల్ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల మాజీ చేర్మెన్ బాలగౌడ్, మాజీ మార్కెట్ చేర్మెన్ వెంకట్రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధనరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ లు జగన్, గురుమూర్తి గౌడ్, రాజయ్య లింగారెడ్డి, బద్రి మల్లేశం తాజా మాజీ ఎంపీటీసీ కుబేరుడు, పిఏసిఎస్ చేర్మెన్ గుణిశెట్టి మల్లేశం నాయకులు వెంకటేశం, దుర్గయ్య, కిష్టా గౌడ్, సాయిరెడ్డి, ఏడుకొండలు, మల్లేష్, నర్సింలు నాయకులు కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలకు కమ్యూనిటీ హాల్ మంజూరు చేసిన కడియం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని, పద్మశాలీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం పద్మశాలి సంఘం కమిటి హాల్ నిర్మాణానికి కడియం శ్రీహరి రూ.25లక్షలు మంజూరు చేశారు. మొదటి విడుతగా రూ.15లక్షలు, రెండవ విడుతగా రూ.10లక్షలను మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ గత పాలకులు ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలుచేస్తుందన్నారు. పద్మశాలీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, పద్మశాలి సంఘం జిల్లా, మండల ప్రతినిధులు బైరి లక్ష్మి నారాయణ, కొంగ యాదగిరి, బైరి వెంకటేశ్వర్లు, కన్నా సోమశేఖర్, మామిడాల మధు, బైరి రవి, విజయ్‌కుమార్, సతీష్, శివ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎస్.ఎం.ఎల్ కాలనీ క్వార్టర్స్‌లో పిచ్చి మొక్కలు తొలగింపు

### - 9వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జీ మఠం వీరన్న స్వామి



**ప్రజాపక్షం/ సదాశివపేట :** పి.ఎస్.ఎమ్.ఎల్ కాలనీ క్వార్టర్స్ లో9వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జీ మఠం వీరన్న స్వామి పిచ్చి మొక్కలు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం నాడు సదాశివపేట గ్రామం పిఎస్ఎంఎల్ కాలనీలో క్వార్టర్ లో వార్డు ప్రజల కోరిక మేరకు 9వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జీ మఠం వీరన్న స్వామ రోడ్డుకు ఇరువైపుల చెట్లు పెరిగి పాములు విష పురుగులు తమ ఇండ్లలోకి వస్తున్నాయని తమ సమస్యను ప్రజలు మఠం వీరన్న స్వామి దృష్టికి తీసుకు రాగా వీరన్న వెంటనే స్పందించి ట్రాక్టర్ ద్వారా చెట్లను ,పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా పిఎస్ఎమ్ ఎల్ కాలనీ కాంగ్రెస్ ఇంచార్జీ మఠం వీరన్న స్వామి మాట్లాడుతూ తమ వార్డు ప్రజలు కాలనికి సంబందించిన ఏలాంటి సమస్యలైనా తీర్చడంలో ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి రాజు, శేఖర్, వీరిశెట్టి, రవీందర్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ ప్రాంగణంలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

### -ఎస్.బి.ఐ బ్రాంచ్ మేనేజర్ నాగేందర్



**ప్రజాపక్షం/ సదాశివపేట :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దాపూర్ లో సదాశివపేట ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ నాగేందర్ చేత కంప్యూటర్ ల్యాబ్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాద్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదవే పేద విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో ఎస్‌బిఐ వారు మా పాఠశాలకు కంప్యూటర్లను అందించడం చాలా హర్షించదగ్గ విషయమని అందుకు సహకరించిన మేనేజర్‌కు మా పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐ బ్యాంకులో విద్యార్థులకు మాత్రమే కల్పించే పవాలీ కదమ్, పెహలీ ఉడాన్ పథకాల గురించి ప్రతి విద్యార్థి సేవింగ్ అకౌంట్‌ని కలిగి ఉండాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు యస్. కృష్ణయ్య, పాఠశాల ఉపాద్యాయిని ఉపాద్యాయ బృందం ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి సమాజంలో బాలురు బాలికలు సమానులే

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**కుటుంబ వ్యవస్థలో అందరూ సమానులేనని, బాలురు బాలికలు వేరు కాదని అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి అన్నారు. అల్లాదుర్గం కస్తూర్బా గాంధీ పాఠశాలలో సోమవారం మహిళా సాధికారత అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థలో బాలురను విలువలతో పెంచితే మహిళలపై అఘాయిత్యాలు జరుగవని తెలిపారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, చదువులలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. మన ఎదుగుదల వల్ల తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు వచ్చేలా కృషి చేయాలని కోరారు. చదువులు కష్టంతో కాకుండా ఇష్టంగా చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ సందర్భంగా పీఎం సిరి ప్రాజెక్టు కింద ఎంపికైన ముస్లాపూర్ పాఠశాల విద్యార్థులుసందర్శించి అక్కడి పాఠశాల విద్యార్థులతో పాఠాలు వినడం, ఆటలు ఆడి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈఓ ధనుంజయ్, సిడిపిఓ జగదీశ్వరి, డాక్టర్ సంధ్యారాణి, అడ్వకేట్ ఐశ్వర్య, ముస్లాపూర్ పాఠశాల హెచ్‌ఎం రమేష్, ఉపాధ్యాయులు జనార్ధన్, అరుణ, రుక్మిణి, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ, స్రవంతి తదితరులున్నారు.

# రైతులకు సాగునీరు అందించి పంటలను కాపాడాలి

ప్రజాపక్షం/రఘునాథపల్లి: రైతులకు సాగునీరు అందించి పంటలను కాపాడాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ మహ్మద్ మోహిన్‌ను కలిసి మండల రైతులు యాసంగి సీజన్‌లో వేసిన పంటలు దెబ్బతినకుండా రైతులకు సాగునీరు అందించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంటలపై రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి దేవాదుల రిజర్వాయర్ల నుండి సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.50వేలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దేవాదుల కాలువ ద్వారా రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తహశీల్దార్‌ను కలిసిన వారిలో సీపీఎం పార్టీ మండల కమిటి సభ్యులు పొదల లవకుమార్, చిట్యాల నరేందర్, బీరయ్య, సోమయ్య, వెంకటయ్య, తదితరులున్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించాం

టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి నివేదించిన కలెక్టర్

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: నీట్ పరీక్షల ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సీఎస్‌తో మాట్లాడుతూ మే4వ తేదీన జరుగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్2025 పరీక్ష నిర్వహణకు జిల్లా కేంద్రంలో 3 పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. జిల్లా నుండి 850 మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్షకు హాజరవుతున్నందున స్వయంగా సందర్శించి పరిశీలించామన్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలకు శిక్షణ

ప్రజాపక్షం/వాజేడు: ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ రహీల్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం గురించి శిక్షణ ఇచ్చి, వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకత, ప్రాముఖ్యత గురించి ఆశా కార్యకర్తలకు వివరించారు అనంతరం అన్ని జాతీయ కార్యక్రమాల గురించి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రహీల్, హెచ్‌ఈఓ, వేణు గోపాల కృష్ణ, ఆరోగ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డిహెచ్‌పిఎస్ రాష్ట్ర సమావేశాలను జయ ప్రదం చేయాలి

జాతీయ కమిటీ సభ్యురాలు పొనగంటి లావణ్య




ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: ఈనెల 10, 11, 12 న వేములవాడ లో జరిగే (డిహెచ్‌పిఎస్) దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని డిహెచ్‌పిఎస్ జాతీయ కమిటీ సభ్యురాలు పొనగంటి లావణ్య పిలుపునిచ్చారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని స్థానిక కొమురయ్య భవన్ లో దళిత హక్కుల పోరాట సమితి వేములవాడలో జరిగే రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత హక్కుల పోరాట సమితి భూపాలపల్లి జిల్లా కార్యదర్శి రాసిపెల్లి భద్రయ్య, జాతీయ సమితి సభ్యురాలు పొనగంటి లావణ్య, జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల జోసెఫ్, జిల్లా సహాయ కార్యదర్శి పెద్దమామల సంధ్య పాల్గొన్నారు. మోదీ పాలనలో దళితులను పెద్ద సంఖ్యలో అభివృద్ధి పేరుతో వారి భూముల నుండి బలవంతంగా వెళ్లగొట్టారని ఆరోపించారు. సొంత భూములు ఉన్న 50 దళితులకు సాగునీటి సౌకర్యాలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వము మేనిఫెస్టోలో పెట్టినటువంటి అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల రూపాయలు కచ్చితంగా ఇవ్వాలని వారుకోరారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ, ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్ల సాధన, పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా రిజర్వేషన్లు కచ్చితంగా కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# త్వరితగతిన భూసేకరణ పనులు పూర్తి చేయాలి—ఆర్డీఓ రవి

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణి భూ నిర్వాసిత గ్రామాల భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని భూపాలపల్లి ఆర్డీవో ఎన్ రవి అధికారులను ఆదేశించారు. మంగళవారం సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి తో కలిసి గడ్డి గాని పల్లి కొండంపల్లి ఆర్ అండ్ ఆర్ భూసేకరణ పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రవి మాట్లాడుతూ, గడ్డి గాని పల్లి, కొండంపల్లి గ్రామాలలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు అన్ని వసతులతో కూడిన పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, కెటికె ఓసి 2 ప్రాజెక్టు అధికారికి వెంకట్రామ రెడ్డి, డీజీఎం సివిల్ రవికుమార్, ఈ అండ్ ఎం అరుణ్ ప్రసాద్, ఎస్టేట్ అధికారి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి నీటి సంరక్షణ యజమాన్యంపై శిక్షణ



ప్రజాపక్షం/గణపురం: గణపురం మండల కేంద్రం లోని రైతు వేదిక భవనంలో మంగళవారం భూమి నీటి సంరక్షణ యజమాన్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్. పాలంతరి సహాయ వ్యవసాయ సంచాలకులు కేసునేత హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. నేల మరియు నీటి వినియోగం భూసంరక్షణ పద్ధతులు సేంద్రీయ వ్యవసాయం ఆయిల్ ఫామ్ తోటల సంరక్షణ ప్రాంతాల్లో నేల, నీటి సంరక్షణ పద్ధతులు వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులు నీటి కుంటలు మల్చింగ్ విధానం కలిగే ప్రయోజనాలు ఇంకుడు గుంతలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాలంటరీ వ్యవసాయ అధికారి ఎస్ అన్నపూర్ణ సహాయ వ్యవసాయ సంచాలకులు బాపూరావు, రమేష్,వ్యవసాయ అధికారి ఐలయ్య పాల్గొన్నారు.

# జీడికల్ దేవస్థానం భూమికి కౌలు చేయుటకు వేలం

ప్రజాపక్షం/లింగాలఘణపురం: మండలంలోని జీడికల్ గ్రామంలోని గల, శ్రీ వీరాచల జీడి కంటి రామచంద్ర స్వామి దేవాలయంలోని, గల 72 ఎకరాల 2 గుంటల విస్తీర్ణం గల భూమిని, జీడికల్ దేవాలయంలో మంగళవారం, ఉప్పలమ్మ దేవస్థానం, అమ్మ బావి, జనగామ ఈవో, కొండబోయిన రాములు, చిందం వంశీ, ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. వేలం పాటలో 8 మంది డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, భూమిని కౌలు చేసేందుకు, (గ్రామం చందే పల్లి,) (మూట కొండూరు మండలం) (యాదాద్రి భువనగిరి జిల్లా,) సుధా గాని జయరాములు గౌడ్, 2 లక్షల 45వేలకు, వేలంపాట పాడి కౌలు చేసుకునేందుకు హక్కును పొందారు. గత సంవత్సరం 2 లక్షల 34 వేలు, ఈ సంవత్సరం 11000 ఎక్కువ వచ్చాయని వారన్నారు. కొల్లూరు గ్రామంలో గల స్వామివారి భూమి సంబంధించిన ఎకరం 27 గుంటల విస్తీర్ణం గల భూమిని, వేలంపాట నిర్వహించగా, అదే గ్రామానికి చెందిన, తెడ్డు బిక్షపతి వేలంపాటలో పాల్గొని, ఎకరాకు 3500 చొప్పున, మూడు సంవత్సరాలకు, కౌలు కాస్తుపొందాడని, వారు తెలిపారు. ఈ సంవత్సరం, స్వామివారి భూమికి కాలు చేసేందుకు, 2 లక్షల 45 వేల ఆదాయం సమకూరిందని, వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ రికార్డు అసిస్టెంట్, కొండబోయిన భరత్, కొండబోయిన మల్లేశం, అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 23న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి సారంపల్లి వాసుదేవ రెడ్డి



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: 1970 నుండి 2025 వరకు విద్యార్థి ఉద్యమం ఎస్ఎఫ్ఐలో పనిచేసిన నాయకులు, కార్యకర్తల ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఈనెల 23న భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా హన్మకొండలోని కాళోజి కళాక్షేత్రంలో నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి సారంపెల్లి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థుల సమావేశానికి పిట్టల కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా వాసుదేవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యారంగ సమస్యలతోపాటు దేశభక్తి గల పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎస్ఎఫ్ఐ కీలకపాత్ర పోషించిందన్నారు. రాబోయే కాలంలో విద్యార్థులు ఎస్ఎఫ్ఐలో చేరి విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శులు గానుగుపాటి గంగాధర్, దొగ్గేల తిరుపతి, నాయకులు మోకు కనకారెడ్డి, రాపర్తి రాజు, సుంచు విజేందర్, మైపాల్ రెడ్డి, పార్నంది వెంకటస్వామి, ఎండబట్ల భాస్కర్, గుండా శ్రీనివాస్, మాలోతు సాగర్, శంకర్, మిట్యా నాయక్, కనకాచారి, సందీప్, సుమ, మురళి, ఆర్య, తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌డి డాక్టరేట్ పట్టా పొందిన విజయ్

ప్రజాపక్షం/రఘునాథపల్లి: మండలంలోని కర్నపల్లి గ్రామానికి చెందిన తోకల వెంకటయ్యసరోజనల కుమారుడైన తోకల విజయ్‌కుమార్‌కు ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ లభించింది. పబ్లిక్, ప్రైవేట్ రంగ బ్యాంకులలో డిజిటల్ బ్యాంకింగ్ వినియోగంపై రిస్క్, రివార్డ్‌పై కష్టమర్ల ప్రభావం అనే అంశంపైన డాక్టర్ కొరెముల శ్రీనివాస్ (కామర్స్ విభాగం ఉస్మానియా విశ్వవిద్యాలయం) పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందడం జరిగింది. విజయ్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. డాక్టరేట్ పొందిన విజయ్‌కుమార్‌ను కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు.

# బిట్స్ విద్యార్థినికి విశ్వకళాంజలి అవార్డు

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ హై స్కూల్ విద్యార్థినికి విశ్వ కళాంజలి అవార్డు పొందడం జరిగింది. బిట్స్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న పి.సాన్విత కు శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వారు విశ్వ కళాంజలి అవార్డు ప్రధానం చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కే.రజనీ కాంత్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అవార్డు రావడానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేశారు.

# అనారోగ్యంతో జర్నలిస్టు మృతి

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి : ములుగు జిల్లా ఇంచర్ల గ్రామానికి చెందిన వి6 జర్నలిస్ట్ కుంచం రమేష్, కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఎన్నో హాస్పటల్ తిరిగిన ఎన్ని మందులు వాడినా శ్రమపడిన ఫలితం లేకపోయింది. మంగళవారం ఉదయం ములుగు ఏరియా హాస్పిటల్ లో మృతి చెందాడు. వి6 జర్నలిస్ట్ కుంచం రమేష్ (35) కు భార్య కూతురు కొడుకు ఉన్నారు. ఇంచర్ల గ్రామం దుఃఖం కన్నీటితో మునిగిపోయింది. వారి కుటుంబాన్ని రాజకీయ నాయకులు అధికారులు జర్నలిస్టులు పరామర్శించి సంతాప సభలో పాల్గొన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన వి6 జర్నలిస్టును ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు అన్నారు.

# అటవీ శాఖ కార్యాలయంలో హస్తకలలపై శిక్షణ కార్యక్రమం

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి : ములుగు మంగళవారం అటవీ శాఖ కార్యాలయంలో ఎన్‌టి సిరి వాలంటరి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా లోని మేదరి కులస్తులకు అటవీ శాఖ వారు చేతి వృత్తులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హార్టమెంటల్ (బాంబో) సామాగ్రి ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం లభించే విధంగా వస్తువులు తయారు చేయడం పై మధ్యప్రదేశ్ కి చెందిన ఇద్దరు ట్రయినర్లు 30 మంది ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ పాల్గొని చేతివృత్తుల ద్వారా చేసే వస్తువులకు సమాజంలో విపరీతమైన ఆదరణ పెరిగిందని దీనిని మేదరకులస్తులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎఫ్ఆర్ఓ డోలి శంకర్, ఎఫ్బిఓ శ్యామ్ సుందర్, శివ కృష్ణ తో పాటు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయు లైన వేళ

ప్రజాపక్షం/చిట్యాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ హై స్కూల్లో మంగళవారం ప్రధానో పాధ్యాయుడు శ్రీరామ్ రఘుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వయం పరిపాలన దినోత్సవం లో విద్యార్థులు పాల్గొనెల బాల్య భవిష్యత్తుకు మార్గదర్శకత ఉండే విధంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎంఈఓ కోడెపాక రఘుపతి ముఖ్య అతిథిగా హాజరు కాగా ఉపాధ్యాయులుగా విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడుగా పుల్ల హర్షవర్ధన్, ఎంఈఓ గా వెళ్లాంటి సహస్ర, డీఈవోగా మొగుళ్ళ సాయిచరణ్, తెలుగు పండితుడుగా బుర్ర అభిరామ్ గౌడ్, జడ్జిలుగా తుపాకుల వందన, గడ్డం శంకర్, కూచనపల్లి శ్రీనివాసు, పలు సబ్జెక్టుల పండితులుగా విద్యార్థులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొమ్మ రాజమౌళి, సరళ దేవి, నీలిమ రెడ్డి, విజయలక్ష్మి, ఉస్మానాలి, బుర్ర సదయ్య, సుజాత, బుజ్జమ్మ, భాస్కర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు ఏర్పాట్లను పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అధికారులతో సమావేశమై, రంజాన్ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం లేకుండా చూడాలని, వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖకి సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. రంజాన్ పండుగ రోజు శ్యామ్యానాలు తాగునీరు తదితర ఏర్పాట్లు చేయాలని, రంజాన్ హోలీ, ఉగాది పండుగలకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రంజాన్ పండుగ రోజు ములుగు ఈద్గాలో దాదాపు 5 వేల మంది ప్రార్థనలో హాజరు అవుతారని, అలాగే అన్ని మండల కేంద్రము లలోని ఈద్గాలలోఏలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సిహెచ్.రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు మిర్టీ రహమతుల్లా బేగ్, హాజీ ఆబ్దుల్లాహ్ బిన్ ఆహ్మమద్ సయాద్ షకిల్, రియాజ్ మిర్జ, ఖుతుబద్దిన్, ఆబ్బుల్ రబ్, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్ర స్వామి దేవాలయ అభివృద్ధికి నగదు అందజేత



ప్రజాపక్షం/గణపురం: గణపురం మండల కేంద్రం లోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం దేవాలయంలో హనుమకొండ లో నివసిస్తున్న బండి స్వరూప యొక్క కుమారుడు హేమంత్ గౌడ్ వారి తండ్రి కీర్తిశేషులు బండి సాయిల్ గౌడ్ (విలేఖరి) జ్ఞాపకార్థం శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయం అభివృద్ధి కొరకు 5016 రూపాయలను ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన కి అందజేయడం జరిగింది. అదే విధంగా ఆలయ పూజారి ముసునూరి నరేష్ సరూప హేమంత్ గార్ల చే ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్, బండారు శంకర్, బూర రాజగోపాల్,మాదాసు అర్జున్, బటిక స్వామి,దయ్యాల భద్రయ్య,పాండవుల భద్రయ్య, మాదాసు మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిరోధించడం గురించి అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మాదకద్రవ్యాల నిరోధకత గురించి ములుగు ఎస్పి డాక్టర్ శబరిష్. పి ఐపి ఎస్ ఆదేశాల మేరకు డిఎస్పి రవీందర్ ఆధ్వర్యంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ అలాగే కాలేజీ ఇంచెర్ల నందు నిర్వహించడం జరిగింది. డిఎస్పి రవీందర్ మాట్లాడుతూ, విద్యార్థులు మారకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అదేవిధంగా తోటి విద్యార్థులు ఎవరైనా మారక ద్రవ్యాలకు అలవాటు పడినట్లయితే వారి యొక్క సమాచారాన్ని పోలీసులకు గాని లేదా స్కూల్ నందు ఏర్పాటుచేసిన యాంటీ డ్రగ్ కమిటీకి గాని ప్రిన్సిపాల్ కు గాని తెలియజేయాలని అన్నారు. అనంతరం వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలపడం జరిగింది. అంతరం ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ను డి.ఎస్.పి సూపరింటెండెంట్ ములుగు హాస్పిటల్ చేతులమీదుగా అందించి రేపటి నుండి జరగబోవు ఇంటర్ పరీక్షలు మంచిగా రాయవాల్సిందిగా సూచించారు. ములుగు సిఐ వి శంకర్, ములుగు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు, సిడిపిఓ ఓంకార్ కళాశాల ప్రిన్సిపాల్ జాన్సి అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బిఎస్పి వాజేడు మండల నూతన కమిటీ ఎన్నిక

నియోజకవర్గ ఇన్చార్జ్ తడికల శివకుమార్

**ప్రజాపక్షం/వాజేడు:** రాజ్యాంగ పరిరక్షణకై బహుజన సమాజ్ పార్టీతో కలిసి రావాలని బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్, భద్రాచల నియోజకవర్గ అదనపు ఇంచార్జ్ తడికల శివకుమార్ అన్నారు. వాజేడు మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశాన్ని భద్రాచలం నియోజకవర్గం ఉపాధ్యక్షుడు, వాజేడు మండల ఇంచార్జ్ కుమ్మరి రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. వాజేడు మండల ఉపాధ్యక్షుడుగా దుర్గం దేవ సహాయం, ప్రధాన కార్యదర్శిగా జనగం కేశవ రావు, కోశాధికారిగా జాడి రామకృష్ణ, కార్యదర్శి సాధన పెళ్లి మోహన్ రావు, మండల ఇసీ నెంబర్ కుమ్మరి సర బాబు లను నియమించారు. ఎన్నికైన కమిటీ సభ్యులు సెక్టార్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి నాయకులు కావేరి మధు, సప్పిడి సాంబశివరావు, కుమ్మరి ఏసు, సప్పిడి రాంబాబు, సప్పిడి బాబు, ఎస్.కె అజ్జు, గజ్జల శివ, గజ్జల శేషు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న మొక్కజొన్న డీలర్స్

మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెన్నం స్వామి మాదిగ

**ప్రజాపక్షం/వాజేడు:**ములుగు జిల్లా వాజేడు మండలంలోని కొంగాల గ్రామ పంచాయతీ పరిధిలోగల రైతులు బహుళ జాతి కంపెనీ మొక్క జొన్న పంట వేసి పూర్తిగా నష్టపోయామని పొడపాటి ఆది లక్ష్మి, ఇల్లెందుల వేణుబాబు, లేగల నాగేశ్వరరావు, మాడుగుల నరసింహారావు, లేగల పెదబాబు, గగ్గూరి సంజీవరావు, ఇల్లెందుల చిరంజీవి అను రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై గత వారంరోజుల క్రితం మండల వ్యవసాయ శాఖ ఏఈఓ రాధిక మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతుల దగ్గర నుండి దరఖాస్తులు తీసుకున్నప్పటికీ నాలుగు ఎకరాలు చేసిన రైతుకి అర ఎకరం నష్టపరిహారం కింద పరిగణంలోకి తీసుకోవడం సరి కాదని, ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షుడు పేట సమ్మాలు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు లేగల రవి మాదిగ, కార్యదర్శి మాడుగుల జ్యోతి ప్రసాద్ మాదిగ, కేసరి రాజు మాదిగ, మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లేగల.ప్రవీణ్ మాదిగ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలకు ఏర్పాట్ల పరిశీలన..

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** మే 4న నిర్వహించే నీట్ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు తటు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి తెలిపారు.నేషనల కమిటీ సూచన మేరకు మంగళవారం జిల్లాలోని సిద్దార్థ హై స్కూల్,ప్రతిభ డిగ్రీ కళాశాల,పొన్నాల శివారులోని ఇందూరు కళాశాల వికాస్ హై స్కూల్ తదితర విద్యా సంస్థల్లోని మౌలిక వసతులను జిల్లా కలెక్టర్,కమిషనర్ ఆఫ్ పోలీస్ అనురాధతో కలిసి పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ పరిశీలించిన విద్యా సంస్థల్లో జిల్లా లేవల్ కో ఆర్డినేషన్ కమిటీ మూడు కేంద్రాలను ఎంపిక చేసి ఆ నివేదికను పై అధికారులకు పంపిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.వీరి వెంట ఆర్ అడిషనల్ అడ్మిన్ సుభాస్ చంద్రబోస్,డిఈవో శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన ముగ్గురికి జైలు శిక్ష

**ప్రజాపక్షం/కొహెడః** డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన ముగ్గురికి ఏడు రోజుల జైలు శిక్ష, తొమ్మిది మందికి జరిమానా విధించడం జరిగిందని కొహెడ ఎస్ఐ అభిలాష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తులను కోర్టులో హాజరు పరచగా హుస్నాబాద్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ కృష్ణ తేజ, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన బోనాల సురేష్ గ్రామం శనిగరం, కొహెడ మండలం, గట్టు బాబు రామ చంద్రాపూర్ కొహెడ మండలం, చేప్యాల సంపత్ చెంచల్చెరువుపల్లి కొహెడ మండలంలోని ముగ్గురికి ఏడు రోజుల జైలు శిక్ష, తొమ్మిది మందికి జరిమానా విధించారన్నారు.కోర్టు కానిస్టేబుల్ సంజీవ్‌ను అభినందించినట్లు తెలిపారు.

## ఘనంగా కూనూర్ పాఠశాల వార్షికోత్సవం

ప్రజాపక్షం/జఫర్‌గడ్: మండలంలోని కూనూరు పీఎం శ్రీ నిధులతో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు కూనూరు పాఠశాలలో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం పర్వాజ్ అధ్యక్షత వహిచగా సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాల వార్షికోత్సవాన్ని దాతలు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్వహించగా ఈ సంవత్సరం పీఎం శ్రీనిధులతో నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను ముచ్చ భాస్కర్‌రెడ్డి మెమోంటోలతో సన్మానించడం జరిగింది.

## మల్లన్న సేవలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**ప్రజాపక్షం/కొమురవెల్లిః** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు మంగళవారం రోజున హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ, మెదక్ ఎంపీ రఘు నందన్ మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, పెద్దపట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.ఆలయ అధికారులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసీపీ సతీష్, ఎస్పి ఇన్స్పెక్టర్ కిరణ్, చేర్యాల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, ఆర్ఎస్ఐ రోహిత్, పోలీస్ సిబ్బంది, బిజెపి జిల్లా అధ్యక్షుడు బూర్గోజు నాగరాజు, అసెంబ్లీ కో కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొనుగోళ్ల జరిగిన కుంబకోణం పై నోరు మెదపటం లేదు.

**ప్రజాపక్షం / హుస్నాబాద్ , :** హుస్నాబాద్ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లలో జరిగిన కుంబకోణంపై విచారణ జరిపించి వ్యవసాయ అధికారులను తమ ఉద్యోగాలనుండి తొలగించి చేతులు దులుపుకున్న పాలక వర్గం అవినీతిలో పంచుకున్న డబ్బును రికవరి చేయడంలో పాలక వర్గం ఎందుకు నోరుమెదపడం లేదని బహుజన సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవిందర్‌గౌడు ప్రశ్నించారు. పత్తి కొనుగోళ్లపై వచ్చిన లాభంలో 40 లక్షలు లాభంను పాలక వర్గంలో కొంత మందికి ముట్టిన నట్లు తెటతెల్లనైన మిగితవారు ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. ఈ వ్యవహారంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి భాద్యులపై చట్టపరమై చర్యలు తీసుకోకుంటే బి ఎస్ పి పార్టీ వైపున అందోళన చేపడుతామని హెచ్చరించారు.

## వ్యభిచార గృహంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామశివారులో బాలరాజు యశోద ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులకు నమ్మదగిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసు అధికారులు,సిబ్బందితో కలిసి వెళ్లి దాడి చేయగా నిందితుడు విటుడు మోతె శేఖర్(21)తండ్రి కనకయ్య గ్రామం పాలమాకుల,మండలం నంగునూర్,అతనిని మరియు ఒక మహిళను అదుపులోకి తీసుకొన్నారు.అనంతరం వ్యభిచార నిర్వహకురాలు,విటుడు,విటురాలును,స్వాధీన వస్తువులను సిద్దిపేట త్రీటౌన్ పోలీసులకు అప్పగించగా వారు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## అక్రమ ఇసుక డంపుపై పోలీసుల కొరడా...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** సిద్దిపేట త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామశివారులో రేగులపల్లి పద్మారెడ్డి తన వ్యవసాయ పొలం వద్ద నిందితుడు అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దండుగుల కనకయ్య తండ్రి మల్లయ్య ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా 30టన్నుల ఇసుకను అక్రమంగా నిల్వ చేసినట్లు నమ్మదగిన సమాచారంతో సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు,త్రీటౌన్ పోలీసులు కలిసి రైడ్ చేసి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.